NAMASTEY TELANGANA

## వాటర్ ప్లాంట్ సీజ్



[illegible]

# నీటి శుద్ధి ప్లాంట్ సీజ్




వాటర్‌ప్లాంట్‌ను పరిశీలిస్తున్న అధికారులు

జహీరాబాద్ టౌన్: నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నడుపుతున్న నీటి శుద్ధి ప్లాంట్‌ను బుధవారం అధికారులు సీజ్ చేశారు. మండలంలోని చిన్న హైదరాబాద్ గ్రామ పరిధిలో శ్రీసిద్ధివినాయక వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు పాటించడంలేదని, ఐఎస్ఐ అనుమతులు కూడాలేవని ఓ వ్యక్తి న్యూఢిల్లీలోని సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు హైదరాబాద్‌కు చెందిన విజిలెన్స్ బృందం బుధవారం జహీరాబాద్‌కు వచ్చింది. స్థానిక పోలీసుల సహాయంతో చిన్న హైదరాబాద్‌లో నడుస్తున్న శ్రీసిద్ధి వినాయక వాటర్ ప్లాంట్‌ను సందర్శించిన నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించింది. ఐఎస్ఐ అనుమతులు లేవని, నాణ్యతప్రమాణాలు పాటించడంలేదని వారు గుర్తించారు. ఈ మేరకు ప్లాంట్‌ను సీజ్ చేశారు. నీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించిన వారిలో బ్యూరో ఆఫ్ ఇండియా స్టాండర్డ్స్ బృందం సైంటిస్టులు సుజాత, అర్జున్ ఉన్నారు.



# అనుమతుల్లేని నీటి శుద్ధి కేంద్రం సీజ్



నీటిని తనిఖీ చేస్తున్న అధికారులు

నవతెలంగాణ –జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని చిన్న హైదరాబాద్ గ్రామ పరిధిలో గల సిద్ధి వినాయక నీటి శుద్ధి కేంద్రాన్ని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ అధికారులు బుధవారం సీజ్ చేశారు. ఐఎస్ఐ ధృవీకరణ పత్రాలతో పాటు అనుమతులు లేకపోవడంతో సీజ్ చేసినట్టు అధికారి సుజాత తెలిపారు. ఎవరైన అనుమతులు లేని నీటి శుద్ధి కేంద్రాలను నడిపితే www.bis.org.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని లేదా hbo@bis.gov.inకు మేయిల్ ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. అధికారులు ఫిర్యాదులను స్వీకరించి తమకు ఆదేశాల అనుసారం తనిఖీలు చేసి చర్యలు చేపడుతామని అన్నారు. వారి వెంట శాస్త్రవేత్త టి.అర్జున్, బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Sd/-

Scanned by CamScanner